*17–02–2020*

*అమరావతి*

***ఐటీ పాలసీ, నైపుణ్యాభివృద్ధిపై క్యాంపు కార్యాలయంలో**

**ముఖ్యమంత్రి శ్రీ వైయస్. జగన్ మోహన్ రెడ్డి సమీక్ష***

*అమరావతి:*

- *నైపుణ్య వికాస కేంద్రంగా ఆంధ్రప్రదేశ్*
- *పారిశ్రామిక రంగానికి ఊతమిచ్చేలా అత్యుత్తమ స్థాయిలో స్కిల్ డెవలప్‌మెంట్‌కోసం కొత్తగా 30 కేంద్రాలు*
- *ప్రతి పార్లమెంటు నియోజకవర్గానికీ ఒక కేంద్రం చొప్పున 25*
- *నాలుగు ట్రిపుల్ ఐటీలకు అనుబంధంగా నాలుగు కేంద్రాలు*
- *పులివెందుల జేఎన్టీయూకు అనుబంధంగా మరొక కేంద్రం*
- *వీటి  పర్యవేక్షణకు ఒక కేంద్రీకృత వ్యవస్థ, భవిష్యత్తులో దీని విస్తరణ*
- *విశాఖపట్నంలో ఐటీ రంగానికి సంబంధించిన హైఎండ్ స్కిల్ సెంటర్*
- *భవిష్యత్తులో దీనికి అనుబంధంగా సెంట్రల్ ఆంధ్ర, రాయలసీమ ప్రాంతాల్లో మరో రెండు సంస్థలు*
- *సుమారు 45 రోజుల్లో ఫైనాన్షియల్ క్లోజర్స్, డిజైన్లు , ఆర్థిక వనరుల సమీకరణ ఖరారు, ఒక ఏడాదిలోగా నిర్మాణాల పూర్తి*
- *రాష్ట్రంలో నెపుణ్యాభివృద్ధి కార్యక్రమాలపై కమిటీ*
- *ఐటీ పాలసీ, నైపుణ్యాభివృద్ధిపై జరిగిన సమీక్షలో సీఎం శ్రీ వైయస్.జగన్ ఆదేశాలు*

- క్యాంపు కార్యాలయంలో ఐటీ పాలసీ, నైపుణ్యాభివృద్ధిపై సమగ్రంగా సమీక్షించిన సీఎం శ్రీ వైయస్.జగన్
- స్కిల్ డెవలప్ మెంట్ కాలేజీల్లో పాఠ్యప్రణాళిక, అప్‌గ్రేడేషన్ పర్యవేక్షణలకు ఒక సెంట్రలైజ్డ్ అడ్మినిస్ట్రేవ్ బ్లాక్ ముందుగా ఏర్పాటు చేయాలన్న సీఎం
- పార్లమెంటు నియోజకవర్గానికి 1 చొప్పున, దీంతోపాటు రాష్ట్రంలో ఏర్పాటు చేయదలచని 30 కాలేజీల్లో పాఠ్యప్రణాళిక, దాని అమలు తీరు, ఎప్పటికప్పుడు కోర్సులను ఆధునీకరించుకోవడం, పర్యవేక్షణ తదితర కార్యకలాపాలన్నీ ఈ వ్యవస్థపరిధిలోకి వస్తాయన్న సీఎం - తర్వాత దీన్ని విస్తరించుకుంటూ వెళ్దామన్న సీఎం
- ఐటీ రంగంలో హై ఎండ్ స్కిల్స్‌పై ఒక సంస్థను విశాఖపట్నంలో ఏర్పాటుచేయాలన్న సీఎం
- ఇంజినీరింగ్‌లో ఉత్తమ ప్రతిభ కనపరిచిన విద్యార్థులకు ఇందులో ప్రవేశం కల్పించి వారిని మరింత అత్యుత్తమంగా తీర్చిదిద్దాలన్న సీఎం
- మొదటగా విశాఖపట్నంలో తర్వాత దీనికి అనుబంధంగా సెంట్రల్ ఆంధ్ర, రాయలసీమ ప్రాంతంలో తర్వాత కాలంలో రెండు సంస్థలను ఏర్పాటుచేసేదిశగా ప్రణాళిక రూపొందించాలన్న సీఎం
- హైదరాబాద్, బెంగుళూరు, చెన్నై లాంటి నగరాలతో పోటీపడే పరిస్థితి రావాలంటే నైపుణ్యాలను ఆ నగరాలతో ధీటుగా అభివృద్ధి చేయడమే మార్గమన్న ముఖ్యమంత్రి
- నైపుణ్యకేంద్రాలన్నీ ఒకే నమూనాలో ఉండాలన్న సీఎం
- దీనికి సంబంధించిన ఆర్థిక వనరులను సమకూర్చుకుని ఒక సంవత్సరం వ్యవధిలో వాటి నిర్మాణం పూర్తయ్యేలా చూడాలన్న సీఎం-దీనికి సంబంధించిన ప్రణాళిక పూర్తయ్యేలా చూడాలన్న సీఎం
- రాష్ట్రంలో పారిశ్రామిక ప్రగతికి గొప్ప ఊతమిచ్చేలా ఈ నైపుణ్యాభివృద్ధి కేంద్రాలను తీర్చిదిద్దాలన్న సీఎం
- 45 రోజుల్లోగా భూముల గుర్తింపు, ఆర్థిక వనరుల సమీకరణ పూర్తి కావాలని సీఎం ఆదేశం
- *ఐటీఐ కాలేజీల్లో నాడు – నేడు కార్యక్రమం కింద అభివృద్ధి కార్యక్రమాలు*
- *ఖాళీల భర్తీపైనా చర్యలు తీసుకోవాలని సీఎం ఆదేశం*
- ప్రభుత్వంలో వివిధ విభాగాలు నిర్వహిస్తున్న స్కిల్ డెవలప్‌మెంట్ కార్యక్రమాలన్నీ స్కిల్‌డెవలప్‌మెంట్ విభాగం ద్వారానే చేయాలని స్పష్టంచేసిన సీఎం

- ప్రభుత్వం నిర్వహిస్తున్న కార్యక్రమాలు నాణ్యతతో ఉండడానికి, దీనిపై పర్యవేక్షణకు ఈ విభాగం అవసరమన్న సీఎం
- విద్యాశాఖ, నైపుణ్యాభివృద్ధి విభాగాలు కలిసి పనిచేయాలన్న సీఎం
- రాష్ట్రంలో నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలపై కమిటీ వేయాలన్న సీఎం
- మంత్రి గౌతంరెడ్డి ఆధ్వర్యంలో కమిటీకి ఆదేశం
- ప్రతి శిక్షణ కార్యక్రమాన్నీ, కోర్సులనూ, నాణ్యతనూ ఈ కమిటీద్వారా పరిశీలించాలన్న సీఎం
- ఉన్నత విద్యామండలి, ఐటీ విభాగాలకు చెందిన వారిని ఇందులో సభ్యులుగా నియమించాలన్న సీఎం
- నివేదికలో పేర్కొన్న అంశాలను పరిగణలోకి తీసుకుని ప్రభుత్వం నైపుణ్యాభివృద్ధికోసం ఏర్పాటు చేస్తున్న కాలేజీలు, కోర్సులు, ఇతర ప్రణాళికలో ఈ అంశాలను పొందుపరచాలన్న సీఎం
- *కోస్తా ప్రాంతంలోని పరిశ్రమలకు వీలైనంత వరకూ డీశాలినేషన్ నీటినే వినియోగించేలా ప్రణాళిక తయారు చేయాలన్న సీఎం*
- ఇజ్రాయెల్‌లో ఒక లీటరు నీటిని 4పైసలకు అమ్ముతున్నారన్న సీఎం
- పరిశ్రమలకు మంచినీటిని కాకుండా డీ శాలినేషన్ నీటిని వినియోగించేలా చూడాలన్న సీఎం
- సంబంధిత కంపెనీలతో మాట్లాడి డీ శాలినేషన్ ప్లాంట్ల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని ఆదేశాలు
- రాష్ట్రంలో ఐటీ రంగం, పరిస్థితులు, ఇతర రాష్ట్రాల్లో పరిస్థితులను సీఎంకు వివరించిన అధికారులు
- ఐటీ రంగంలో రాష్ట్రానికున్న అవకాశాలపై చర్చ
- అనుసరించాల్సిన పాలసీపైనా సమావేశంలో చర్చ
- గత ప్రభుత్వం హయాంలో రూ.4500 కోట్లకుపైగా పరిశ్రమలకు ఇవ్వాల్సిన రాయితీలు పెండింగులో పెట్టారన్న సీఎం
- మనల్ని నమ్మి ఇక్కడ పరిశ్రమలు పెడితే.. వాటి రాయితీలను కూడా ఇవ్వని పరిస్థితి చూశామన్న సీఎం
- సమీక్షా సమావేశంలో మంత్రి గౌతం రెడ్డి, స్కిల్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ చల్లా మధు, స్కిల్ డెవలప్‌మెంట్ స్పెషల్‌చీఫ్ సెక్రటరీ అనంతరాము, ఐటీ, సివిల్ సప్లైయిస్ ప్రిన్సిపల్ కార్యదర్శి కోన శశిధర్ తదితరులు పాల్గొన్నారు.